Blueprint

Class XII (2026 – 2027)

Telugu Telangana – 189

Table – A

| QUESTION PAPER DESIGN 2026 – 2027 | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| Type of Question | Objective Questions | Short answer questions | Short answer questions | Long answer questions | Long answer questions (From sahitya charitra) | Long answer questions (writing tasks) | TOTAL |
| Marks Per Questions | 1 | 1 | 5 | 6 | 5 | 6 | - |
| Number of Questions | 25 | 6 | 3 | 2 | 2 | 2 | 55 |
| Marks per section | 25 | 6 | 15 | 12 | 10 | 12 | 80 |
| Internal Choice | 4Q of 1 mark =4 | 6Q of 1 mark =6 | 3Q of 5 marks =15 | 2Q of 6 marks =12 | 2Q of 5 marks =10 | 1Q of 6 marks =6 | 53 marks (66%) |

**CENTRAL BOARD OF SECONDARY EDUCATION**

**CLASS XII (2026 – 2027)**

**TELUGU TELANGANA – CODE 189**

**Answer Key & Marking Scheme**

| Time: 3 hours | Marks: 80 |
|---|---|

సూచనలు : 1. ముందుగా ప్రశ్న పత్రాన్ని క్షుణ్ణంగా చదవాలి.

2. ఇచ్చిన ప్రశ్నలన్నింటికీ సమాధాన పత్రంలోనే సమాధానాలు రాయాలి.

3. వరుస క్రమంలో సమాధానాలను సమాధానపత్రంలో రాయాలి.

**Section – A (విభాగం- ఎ )**

| | | |
|---|---|---|
| 1. | **కింది గద్యాంశాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**<br>I. (D) కక్షలు, పంతాలు, అహంకారం<br>II. (A) జీవకణాలు<br>III. (C) పాలతో<br>IV. (B) శాస్త్రాలు<br>V. (A) సహాయం | **5X1=5** |
| 2. | **కింది పద్యాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**<br>I. (C) నల్లని వాళ్ళు<br>II. (B) కనపర్తి రామచంద్రాచార్యులు<br>III. (A) ఏడాది<br>IV. (A) నెమలి<br>V. (D) ఉద్వాసన | **5X1=5** |
| 3. | **కింది గద్యాంశాన్ని చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**<br>I. (A) ఉద్దండులైన సంస్కృతాంధ్ర పండితులు<br>II. (B) ఉర్దూ<br>III. (B) అక్షరాస్యులైన ప్రజల సంఖ్య<br>IV. (B) గద్వాల, వనపర్తి, ఆత్మకూరు<br>V. (B) నాటకాలను | **5X1=5** |

**Section – B (వ్యాకరణ విభాగం)**

| | | |
|---|---|---|
| 4. | **కింది అలంకారాలకు సంబంధించిన ప్రశ్నలలో ఐదింటికి జవాబులు గుర్తించి రాయండి.**<br>I. ( A) వెన్నెల<br>II. (D) అర్థాంతరన్యాసం<br>III. (B)క్రమాలంకారం<br>IV. (C) సామాన్యాన్ని విశేషం చేతకాని విశేషాన్ని సామాన్యం చేతగాని సమర్థించి చెప్పడం<br>V. (B) శ్లేష అలంకారం<br>VI. (C) అతిశయోక్తి<br>VII. (C) పదాలను ఒక క్రమ పద్ధతిలో వాడి, క్రమ పద్ధతిలో ఉన్న పదాలతో సమన్వయం చేయడం. | 5X1=5 |
| 5. | **కింది ఛందస్సుకు సంబంధించిన ప్రశ్నలలో ఐదింటికి సమాధానాలు రాయండి.**<br>I. (D) చంపకమాల<br>II. (C) ధ-ద<br>III. (D) న జ భ జ జ జ ర<br>IV. (D) 14<br>V. (B) ఇంద్ర గణాలు 6<br>VI. (D) 5<br>VII. (A) 1-4 గణాల మొదటి అక్షరాలకు | 5X1=5 |
| **Section – C (విభాగం – సి)** | | |
| 6. | **కింది పద్యాలలో ఒకదానికి అన్వయ క్రమంలో ప్రతిపదార్థాలు రాయండి.**<br>A) ధర్మమును = ధర్మమునూ<br>పాడియున్ = న్యాయమునూ<br>సత్యమున్ = సత్యమునూ<br>పొత్తున్ = స్నేహమునూ<br>పెంపునున్ = గౌరవమునూ<br>కరుణయున్ = దయా గుణమునూ<br>కల్గియుండున్ (కల్గి + ఉండున్) = కలదని | 1X6=6 |

అనగాన్ = అనేటట్లు

నుతిఁగన్నది (నుతిన్ + కన్నది) = పొగడ్తను, పొందింది

అందున్ = ఆ కురువంశము వారిలో

నీవున్ = నీవును

నీ యనుఁగు, దమ్ముఁడున్ = నీ ప్రియమైన, తమ్ముఁడునూ

సద్గుణోత్తరులరు (సత్ + గుణ + ఉత్తరులరు) = మంచి గుణాలు కలవారిలో శ్రేష్ఠులు

నీ తనయుల్ = నీ కుమారులు

యశః = కీర్తి యొక్క

ధురంధర = భారాన్ని వహింపగల

శుభశీలురు = మంచి నడవడి కలవారు.

ఈ, సుచరిత, క్రమము = ఈ, సత్ప్రవర్తన, పరంపరను

ఇప్పుడు = ఇప్పుడు

తప్ప నేటికిన్ (తప్పన్ + ఏటికిన్) = తప్పిపోడం ఎందుకు?

(లేదా)

B) భూవరా = భగీరథ మహారాజా

గగన ధునీ = ఆకాశ నదియైన గంగానది యొక్క

నిపాతమున్ = క్రిందికి వచ్చి పడుటను

జగత్ప్రభుడైన (జగత్ + ప్రభుడు + ఐన) = లోకాలకన్నింటికీ ప్రభువైన

త్రిలోచనుండు = ముక్కంటియూ;

సర్వగుడు = అన్నింటనూ వ్యాపించి యున్న వాడునూ అగు పరమేశ్వరుడు

సహింపఁజాలున్ (సహింపన్ + చాలున్) = సహింపగలుగుతాడు

అనవద్య = స్వచ్ఛమైన (దోషము లేని)

తపః + మహిమన్ = గొప్ప తపస్సుచే

ఆతనిన్ = ఆ ఈశ్వరుని

ప్రసన్నున్ = సంతోషించు వానిగా

చేయగఁదగున్ (చేయగన్ + తగున్) = చేయుట న్యాయము

కరుణన్ = దయతో

| | | | |
|---|---|---|---|
| | ఆతడు = ఆ శివుడు<br>మేలని (మేలు + అని) = మంచిది అలాగే అని అంగీకరించి<br>పల్కినన్ = మాట్లాడితే<br>సురాపగ (సుర + ఆపగ) = దేవతల నది గంగ<br>తత్ = ఆ శివుని యొక్క<br>ఉదగ్ర = ఎత్తైన (గొప్పదైన)<br>మస్తకము పైన్ = శిరస్సుపై<br>తక్షణము = వెంటనే<br>అందు = ఆ శిరస్సు పైననే<br>పడున్ = పడుతుంది (గంగ పడుతుంది) | |
| 7. | **కింద ఇచ్చిన ప్రశ్నలలో <u>ఒకదానికి</u> 100 పదాలలో సమాధానం రాయండి.** | **1X5=5** |
| | I. గంగా ప్రవాహ వృత్తాంతాన్ని వివరంగా రాయండి.<br>జ) బ్రహ్మ భగీరథునకు వరం ఇవ్వడం - శివుడు గంగను తన శిరస్సుపై ధరిస్తానని భగీరథునకు మాట ఇవ్వడంతో, గంగ ఆగ్రహముతో, మేఘ గర్జన ధ్వనిని మించిన ధ్వనితో, ముల్లోకాలకూ భయాన్ని కల్గిస్తూ, భయంకరంగా, హిమాచలము వంటి శివుని శిరస్సుపై అద్భుతంగా పడటం. హిమాచలం వంటి శివుని శిరస్సుపై పడిన గంగ - శివుని మాయవలన శివుని జటాజూటంలో బంధించబడటం - జటాజూటము అనే అడవిలో తిరుగడం - దేవతలు, ఈశ్వరుని వద్దకు వచ్చి శివుని స్తుతించడం - గంగానది గర్వము అణచుట. నీ భక్తుడైన భగీరథునిపై దయ చూపి, గంగానదిని విడిచిపెట్టమనడం - శివుడు ప్రసన్నుడై, గంగను బిందు సరోవరములో విడిచిపెట్టాడు – ఏడు పాయలుగా విడిపోయిన గంగ - అందులో మూడు మహానదులు, హ్లాదిని, పావని, నందిని అనే పేర్లతో తూర్పుదిక్కుకు ప్రవాహం. మరో మూడు శాఖలు, సీత, సుచక్షువు, సింధు అనే పేర్లతో పడమటిదిశకు - ఏడవ శాఖ, భగీరథుని | |

| | | |
|---|---|---|
| | సమీపానికి ప్రవహించింది. గంగా నది తన నీటితో జిహ్ను ఆశ్రమాన్ని ముంచేసింది. కోపంతో<br>చేసిన గంగను మింగడం - దేవతల జహ్నుమునిని వేడుకోవడం అతడు గంగను<br>విడిచిపెట్టడం. అప్పటినుండి గంగకు జాహ్నవి అని పేరు రావడం - భగీరథుడు గంగా<br>సమేతంగా - పాతాళానికి చేరుకోవడం - సగరపుత్రుల భస్మాలపై నుండి గంగాజలం<br>ప్రవహించడం. | |
| | II. శ్రీకృష్ణుడు జరిపిన రాయబార ఘట్టాన్ని వివరించండి.<br>జ) ఈ వంశానికి, నీవే కుదురు. కౌరవ పాండవులలో ఎవరెట్లు నడిచినా, దానివల్ల వచ్చే మంచి<br>చెడులు, నీకే చెందుతాయి. కాబట్టి ఆలోచించి, వారికి సంధి చెయ్యి. కౌరవుల కఠిన ప్రవర్తన –<br>బంధువుల బాధ - కౌరవులు జంకు గొంకులు లేకుండా ప్రవర్తన. సంధి చేసికొని శాంతిగా ఉంటే<br>కురువంశానికీ, ఈ రాజులకూ, భూమండలానికీ క్షేమకరం. నిర్లక్ష్యం చేస్తే – మహాపద –<br>పాండవులు తండ్రి లేని పిల్లలు. వారిని అకారణంగా మధ్యలో విడిచిపెట్టక, రక్షించమనుట. నీతో<br>ఇలా చెప్పమన్నారు. అరణ్య, అజ్ఞాత వాసాలు చేసి వచ్చాము. మాకు తల్లి, తండ్రి, బంధువు<br>అన్నీ మా పెదనాన్నయే. మా వల్ల తప్పు ఉంటే సరిదిద్దుమని చెప్పు అని పాండవుల వివరణ.<br>ధర్మ రక్షణ శుభం. శ్రీ కృష్ణుని హిత వచనాలు - పాండవుల రాజ్యభాగం - శాంతశూరులు –<br>మంచి ఏదో నీవే నిశ్చయించుకొనుము. | |
| **8.** | **కింద ఇచ్చిన ప్రశ్నలలో <u>మూడింటికి</u> ఏకవాక్య సమాధానాలు రాయండి.**<br>I. గంగకు గల మరొక పేరు జాహ్నవి.<br>II. కనపర్తి రాసిన కోకిల కవిత నైమిశారణ్యం అనే కవితా సంపుటిలోనిది .<br>III. పాండవులు శాంత శూరులు.<br>IV. ధవళ పారావతం అంటే తెల్లని పావురం. | **3X1=3** |

| | | |
|---|---|---|
| | V. భగీరథుడిని బ్రహ్మ ఆశీర్వదించారు.<br>VI. కృష్ణుడు రాయబారిగా వచ్చి ధృతరాష్ట్రునకు హితవచనాలు చెప్పారు. | |
| 9. | **కింద ఇచ్చిన ప్రశ్నలలో <u>రెండింటికి</u> 100 పదాలలో సమాధానాలు రాయండి.**<br>I. కాకి మృగాన్ని రక్షించిన విధమును తెలియజేయండి.<br>జ) నక్క జింకకు మాయ మాటలు చెప్పడం - కాకి కథ చెప్పడం - కాకి జింకను హెచ్చరించడం –<br>నక్క మాటలు. నమ్మి జింక స్నేహం చేయడం – జింక వేటగాడి వలలో చిక్కడం – కాకి<br>ఉపాయంతో జింక తప్పించుకుని, నక్క మరణించడం. నీతి: పరులకు హాని చేయగోరువారు,<br>తామే చెడిపోదురు. | 2X5=10 |
| | II. తెలుగు సాహిత్య చరిత్రలో తెలంగాణ ప్రాంత విశిష్టత ఎట్టిది ?<br>జ) తెలుగు సాహిత్య చరిత్రలో తెలంగాణ ప్రాంతానికి విశిష్టమై స్థానం. తిక్కన భారతావిష్కరణ.<br>భాస్కర రామాయణము - భాస్కరుడు, మల్లికార్జున భట్టు, కుమార రుద్రదేవుడు<br>అయ్యలార్యుడు, తెలంగాణా ప్రాంతీయుడే. మారన మార్కండేయ పురాణాన్ని, ఈ తెలంగాణా<br>ప్రాంతము వారే. మహాభాగవతము వ్రాసిన పోతనామాత్యుడు. ప్రాంతములోనే వ్రాశాడు. అచ్చ<br>తెలుగు కావ్యము 'యయాతి చరిత్ర' - పొన్నగంటి తెలగన్న, తెలంగాణా ప్రాంతమువాడే.<br>ప్రాచీన తెలుగు సాహిత్యం తెలంగాణాలో వర్ధిల్లింది.<br>III. ప్రపంచములో రాబోయే పరిణామాలను రచయిత ఏ విధముగా ఊహిస్తున్నాడు ?<br>జ) 2029 నాటికి అది ఒక వెయ్యి మానవ మేధస్సులకు సమానమైన సామర్థ్యం అంటే<br>భవిష్యత్తులో, కంప్యూటర్లతో, నడిచే 'రోబోట్స్'- ప్రయోజనాన్ని ఇచ్చే పనులకు అప్పజెప్పే<br>అవకాశము - మానవులు తమ వివేచన జ్ఞానంతో, తిరిగి మళ్ళీ కంప్యూటర్లను ఓడించగలిగే<br>స్థాయికి - ఈ శతాబ్దం చివరకు యంత్రాల తెలివి తేటలనూ, విలీనం చేసేటటువంటి ధోరణి ఒకటి | |

| | | |
|---|---|---|
| | బలంగా పెంపొందుతుంది. అప్పుడు మానవుడు ఒకనాడు రూపొందించిన యంత్రాలకూ, మానవుని మేధాశక్తికీ మధ్య, సరిహద్దులు చెరిగిపోతాయి. మానవుడి ప్రత్యేకతను మనము ఏవిధంగా నిలబెట్టుకోగలమో తెలియదు. కంప్యూటర్లు మనకు సవాలుగా. ఈ సమస్య కేవలమూ జీవ శాస్త్రవేత్తలదీ, జీవ సాంకేతిక శాస్త్రవేత్తలదీ మాత్రమే కాదు. మహాశక్తిని ఆవిష్కరించే దిశగా హ్యూమన్ జీనోమ్ సాఫ్ట్ వేర్ మనము ఇంకా అభివృద్ధి చేయవలసి ఉంటుంది. | |
| | IV. సృజనాత్మకత గురించి రచయిత అభిప్రాయం తెలుపండి ?<br>జ) 'సృజనాత్మకత' అనేది, దేశంలో ఎక్కడి నుండైనా, ఏ మూల నుండియైనా తలెత్తుట – సృజనాత్మకతా పార్శ్వములు - సృజనాత్మకతను పెంపొందించుకోడానికి, ఏకాగ్ర ప్రయత్నం చేయడం - ప్రతి హృదయమూ సృజనాత్మకమే - సృజనాత్మకతకు, అవధులు లేవు – జీవన సరళుల్ని మారుస్తుంది - అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తుంది - బలమైన సంకల్పములతో చేపట్టే కృషి వల్ల, సువ్యవస్థిత విశ్వాసాలకు ఎదురు ఈదగలుగుట. | |
| **10.** | **కింద ఇచ్చిన ప్రశ్నలలో <u>మూడింటికి</u> ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.**<br>I. పరవస్తు చిన్నయసూరి, తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లా శ్రీ పెరంబుదూరులో జన్మించాడు.<br>II. ప్రఖ్యాత రాకెట్ రూపశిల్పి "వాన్ బ్రౌన్ " నాకే కనుక అధికారం ఉంటే, నిఘంటువుల్లోంచి అసాధ్యము అనే పదాన్ని తీసేస్తాను' అన్నాడు.<br>III. 'మీజాన్' పత్రిక అడవి బాపిరాజుగారి సంపాదకత్వములో వెలువడింది.<br>IV. సృజనాత్మకత సుందర హృదయాలనుండి నుండి ప్రభవిస్తుంది.<br>V. 'వింగ్స్ ఆఫ్ ఫైర్ 'పుస్తక రచయిత - అబ్దుల్ కలాం<br>VI. మానవునికి మాత్రమే లభించిన అద్వితీయ బహుమానం మానవునికి గల మేధ. | **3X1=3** |
| 11. | **కింద ఇచ్చిన ప్రశ్నలలో <u>ఒకదానికి</u> 120 పదాలలో జవాబు రాయండి.** | **1X6=6** |

| | | |
|---|---|---|
| | I. ముద్దురామకృష్ణయ్య గారి సంకల్పం తెలుపండి.<br>జ) ముద్దు రామకృష్ణయ్య గార్కి విదేశాలకు వెళ్ళి చదువుకోవాలనే గట్టి సంకల్పం. ఆయనకు,<br>ఆయన మీద గట్టి నమ్మకం – ఈశ్వరుడి పై భారం - ఇల్లును అమ్మకుండా ఉంచేటట్లు<br>చేయాలని కోరిక - తన ఇంటి ముందర గుఱ్ఱపు బగ్గీలు, మోటార్లు తనచేత దేవుడు<br>పెట్టించాలనే సంకల్పం - తన తండ్రికీ, తన తల్లికీ ఎక్కువ పేరు, మర్యాదలు తన వలన వారికి<br>రావాలనే సంకల్పం - డబ్బులేనివాడు చదువుకోలేడు అనే మాటనూ, పెండ్లి వల్ల విద్య<br>నశిస్తుందనే మాటనూ తప్పు అని తాను రుజువు చేయాలనీ, ఇంగ్లాండు వెళ్ళి<br>చదువుకోవాలనే కోరిక. | |
| | II. ముద్దు రామకృష్ణయ్య సముద్ర అనుభవాలు వివరంగా రాయండి.<br>జ) పడవలో హాస్పిటలు, టెలిగ్రాఫ్ ఆఫీసు. ప్రయాణీకులకు టెలిగ్రాములు వసతి - దుకాణము.<br>అక్కడ అన్ని చిన్న పిల్లలకు నర్సరీ, కిండర్గార్టెన్ సెక్షన్లు అక్కడ శిక్షణ పొందిన ఆడవారు.<br>పుస్తకాలు చదువుకోడానికి ఇస్తారు. గేమ్సు ఉంటాయి. ప్రత్యేకంగా పడవలలో ఆడే డెక్<br>ఆటలు, వినోదం కోసం సంగీతం, పాటల ఏర్పాటు ఉంటుంది. పడవలో చాలా వారాలు<br>ప్రయాణం వల్ల రామకృష్ణయ్యకు పాశ్చాత్య శాకాహార భోజనం అలవాటు – భారతీయులు<br>తక్కువ - ఆ పడవలోనే ఉన్న "సురేష్ చందర్ ఆసానా" అనే మరో హైదరాబాదు విద్యార్థితో<br>రామకృష్ణయ్యకు స్నేహం - పడవ "ఏడెన్"లో ఆగడం - ఆ పడవలోని గుజరాతీ పిల్లల<br>బంధువులతో బయటి ప్రదేశాలు చూసి రావడం. చివరికి పాస్పోర్ట్ చూసిన అధికారి పర్మిటెడ్<br>స్టాంపు వేయడం. | |
| | **Section - D (విభాగం –డి )** | |
| **12.** | **ఈ క్రింది ప్రశ్నలలో <u>రెండింటికి</u> 100 పదాలలో సమాధానాలు రాయండి.**<br>I. అల్లసాని పెద్దన కవితా శైలిని తెలుపండి. | **2×5=10** |

| | | |
|---|---|---|
| | జ) అల్లసాని పెద్దన కవితాశైలి 'అల్లసాని వారి అల్లిక జిగిబిగి' - శైలిలో పదాల కూర్పు అత్యంత<br>సుందరం - పటిష్టంగా సంస్కృత ఆంధ్ర పదాలను సమపాళ్లలో మేళవింపు - శబ్ద సౌందర్యాన్ని,<br>అర్థ గంభీరత - సిద్ధహస్తుడు. వర్ణనలు సహజంగా, మనోహరంగా ఉండి పాఠకులను<br>మంత్రముగ్ధులను చేస్తాయి. రచనలు మనుచరిత్రము, హరికథాసారము – మొదలగు<br>అంశముల వివరణ. | |
| | II. దాశరథి కృష్ణమాచార్యుల సాహిత్య రచన గురించి వివరించండి.<br>జ) దాశరథి - 22, జూలై 1925, వరంగల్ జిల్లా చినగూడూరు - తల్లి వెంకటమ్మ, తండ్రి<br>రంగాచార్యులు తిమిరంతో సమరం, పునర్ణవం, మహా ఆంధ్రోదయం, గాలిబుగీతాలు, రుద్రవీణ,<br>అగ్నిధార అమృతాభిషేకం రచనల రచయితగా పరిచయం, కేంద్ర సాహిత్య ఆకాడమీ అవార్డు<br>మహా అభ్యుదయ చక్రవర్తి బిరుదులు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం, సినీపాటల<br>ప్రయాణం ఇత్యాది సంఘటనలు ఉండాలి. | |
| | III. శ్రీ శ్రీ గారి మహాప్రస్థానము గురించి వివరించండి.<br>జ) 'మహాప్రస్థానం' ఆధునిక తెలుగు సాహిత్యంలో ఒక విప్లవాత్మక కావ్యం. అభ్యుదయ యుగానికి<br>బాటలు – గ్రంథం - పీడిత ప్రజల పక్షం - సామాజిక అన్యాయాలపై గర్జన - సామాన్యుడి<br>కష్టాన్ని ఇతివృత్తంగా మార్చి, తెలుగు కవిత్వ దిశలో మార్పు.<br>IV. ధూర్జటి విరచిత శ్రీకాళహస్తి మహత్యంలోని భక్తితత్వాన్నివర్ణించండి.<br>జ) అపారభక్తి - కేవలం పూజలకే పరిమితం కాక, పరమాత్మతో లీనమయ్యే పరమావధిగాభక్తి<br>కనబడటం. తిన్నని (కన్నప్ప) వంటి అమాయక భక్తుల గాథల ద్వారా, శాస్త్రాల కంటే<br>నిష్కల్మషమైన ప్రేమే దైవానికి ప్రీతిపాత్రమని ధూర్జటి చాటిచెప్పారు. ఆయన శైలిలో భక్తి రసం<br>ముక్తికి మార్గంగా వర్ణించబడింది. | |
| **Section - E (విభాగం – ఇ)** | | |

| | | | |
|---|---|---|---|
| **13.** | **ఏదైనా <u>ఒకదానికి</u> సంభాషణ రాయండి.**<br>I. పత్రికా విలేఖరితో కళశాల ఉత్సవం గురించి ఫోన్ లో వివరించే సంభాషణ.<br>కళాశాల వార్షికోత్సవం - కలం, కాగితం, - ముఖ్య అతిథి ఉపన్యాసం - ఉత్తేజకరం<br>బహుమతులు, పాటలు - నృత్యాలు విలేఖరితో సంభాషించుట.<br>ఇచ్చిన పదాల ఆధారంగా కనీసం పన్నెండు వాక్యాలు – విరామ చిహ్నాలు ఉపయోగించడం –<br>సంభాషణా ధోరణిని కలిగియుండుట.<br>(లేదా)<br>II. ఆదాయ పత్రం జారీ కొరకు విజ్ఞాపన చేయడానికి వెళ్ళినపుడు అధికారితో సంభాష<br>తహశీల్దార్ తో ఆదాయ పత్రందరఖాస్తు గురించి సంభాషించుట - కావలసిన పత్ర<br>జతపరచుట.<br>ఇచ్చిన పదాల ఆధారంగా కనీసం పన్నెండు వాక్యాలు – విరామ చిహ్నాలు<br>ఉపయోగించడం – సంభాషణా ధోరణిని కలిగియుండుట. | **1×6=6** |
| 14. | **ఆంగ్లములో ఇవ్వబడిన ఈ కింది అంశాన్ని తెలుగులోకి అనువదించండి.**<br>జ) అనగనగా ఒక ఊరిలో ఒక పేదరాలు ఉండేది. ఆమెకు ఒక కొడుకు ఉండేవాడు, వారికి<br>తినడానికి ఆహారం కూడా సరిగ్గా ఉండేది కాదు. ఒకరోజు అడవిలో కట్టెలు ఏరుకుంటుండగా,<br>ఆ ఆమెకు ఒక చిన్న కుండ దొరికింది. అది పాతదిగా ఉన్నా చూడటానికి చాలా అందంగా<br>ఉంది. ఆమె దాన్ని తాకగానే, ఒక గొంతు ఇలా వినిపించింది, “ఇది ఒక మాయా కుండ.<br>నువ్వు ఏది కోరుకుంటే అది వండి పెడుతుంది.”<br>ఆమె ఎంతో సంతోషంతో ఇంటికి వెళ్లి తన కొడుకుకి ఈ విషయం చెప్పింది. ఇద్దరూ కలిసి<br>దాన్ని పరీక్షించాలని నిర్ణయించుకున్నారు. ఆ ఆమె కుండతో, “నాకు ఒక పెద్ద విందు భోజనం<br>వండి పెట్టు” అని అడిగింది. వెంటనే ఆ కుండలో అన్నం, కూరగాయలు, మాంసంతో కూడిన<br>అద్భుతమైన వంటకాలు తయారవ్వడం మొదలైంది. కడుపు నిండా భోజనం చేశారు.<br>కానీ ఆమె ఒక తప్పు చేసింది. “ఇంకా వండు” అని ఆ కుండకు చెప్పింది. కుండ వండుతూనే | **1×6=6** |

| | | |
|---|---|---|
| | ఉంది, వండుతూనే ఉంది. కొద్దిసేపటికే వారి ఇల్లంతా ఆహారంతో నిండిపోయింది, అది<br>ఊరందరికీ సరిపోయేంతగా పెరిగిపోయింది. ఆమె "ఆగు! ఆగు!" అని అరిచింది, కానీ కుండ<br>వినలేదు. ఆహారం ఇల్లంతా పొంగిపొర్లిపోయింది. చివరకు, ఆ మాయా కుండను ఆపడానికి<br>ప్రత్యేకంగా చెప్పాలని ఆమె గుర్తుతెచ్చుకుంది. ఆమె "వండటం ఆపు!" అని అనగానే కుండ<br>ఆగిపోయింది. అప్పటి నుండి, ఆ ఆమె ఆ మాయా కుండను చాలా జాగ్రత్తగా వాడటం<br>మొదలుపెట్టింది. గొప్ప శక్తి ఉన్నప్పుడు అంతే బాధ్యత కూడా ఉండాలని ఆమె గ్రహించింది.<br>నీతి: నీకున్న సామర్థ్యాలను లేదా వరాలను వివేకంతో వాడాలి, లేకపోతే అవి మేలు కంటే కీడే<br>ఎక్కువ చేస్తాయి | |